

## జతచేయండి





చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.

## చెప్పుకోండి

- అమారా దేశం నుంచి కొమారా పక్షి వచ్చింది. ముక్కుకు ముత్యం కట్టు కొని తోకతో నీళ్లు తాగుతుంది?

**- ప్రమిద**

- నీటితో పంట.. ఆకులేని పంట?

**- ఉప్పు**

- రెక్కలు ముయ్యని పక్షి.. రెప్పలు ముయ్యని జాణ?

**- తూనీగ, చేప**



## పెద్దల మాట



ఆశ దుఃఖానికి హేతువు అవుతుంది. ఆశ నుంచి విముక్తి పొందితే.. దుఃఖం అంతమవుతుంది.

**- గౌతమ బుద్ధుడు**

**ఒకపారి** నస్రుద్దిన్ పొరుగూర్లె ఉన్న సోపతాయినెను కలువనీకి వోయిండు. దోస్త చ్చిన ఖుషిల.. ఆయినె దావత్ జేశిండు. నాత్రికి ఇద్దరు బంగ్లమీద పండుకొని ముచ్చట్లు వెట్టుకోవట్టింద్రు. అంతట్లకే నస్రుద్దిన్.. ''అరే మియా! గట్లెట్ల వీలయిద్ది?'' అంట అన్నడు. ఏంటిదో ఎరుకగాక.. ''ఏంటిది వయా? నువ్వేమంటున్నవు?'' అంట అడిగిండు దోస్తు. ''గదే మియా! గీ మొగులును దించినోళ్లు.. రొండిట్ని ఒక్కతీర్గనే ఎట్ల దించిండ్లు! మా ఇంటిమీద గూడం గిట్లనే ఉంటది!'' అంట అన్నడు. నస్రుద్దిన్ గురించి గా దోస్తుకు ఎర్కెనే! గానీ.. ఈ ముచ్చట ఇనంగనే.. రొండు కండ్లు తేలేశిండు!

# గిసొంటి మొగులు!

... పత్తిపాక మోహన్




## జతచేయండి



A R I H T S S F

బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.

## మీకు తెలుసా?



విమానాలు సాధారణంగా ఎక్కువదూరం వెళ్తుంటాయి. దేశాలు దాటి ప్రయాణిస్తుంటాయి. కానీ, స్కాట్లాండ్‌లోని వెస్ట్రే – పాపా వెస్ట్రే అనే రెండు దీవుల మధ్య నడిచే విమానం.. కేవలం ఒక్క నిమిషంలోనే గమ్యస్థానాన్ని చేరుకుంటుంది. ఎందుకంటే.. ఈ రెండు దీవుల మధ్య ఉండే దూరం.. మూడు కిలోమీటర్ల కన్నా తక్కువే! ఇదే.. ప్రపంచంలోనే అతిచిన్న ఎయిర్‌వే!

## టంగ్ ట్విస్టర్స్

I slit the sheet, the sheet I slit,
and on the slitted sheet I sit

## పద్యం - భావం

**ఇమ్ము దప్పువేళ నెమ్మిలెన్నియు మాని**
**కాల మొక్కరీతి గడపవలయు**
**విజయుఁడిమ్ము దప్పి విరటుని కొల్వఁడా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** పంచపాండవులు అజ్ఞాతవాసంలో ఉన్నప్పుడు.. అర్జునుడు విరాటుని కొలువులో ఉన్నాడు కదా! అలాగే.. స్థానం తప్పినపుడు విషయ కోరికలను, దిగులును విడిచిపెట్టి.. కాలాన్ని గడపాలి. జీవన మార్గాన్ని అన్వేషించి బతకడమే మంచిది.